# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 230
పేజీలు : 08 | వెల: రూ.5/-
గురువారం
జూన్ 12, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




## రామప్పలో కాళేశ్వరం ప్రాజెక్టు ఎంక్వైరీ కమిషన్ చైర్మన్

- ప్రత్యేక పూజలు చేసిన పీసీ ఘోష్

2లో..



## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్

ఈ నెల 14న నిర్వహించనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ తదితర కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుందన్నారు. రాజీయే రాజ మార్గమని గుర్తించాలన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు, ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించనున్నట్లు వెల్లడించారు.

– వరంగల్ వాయిస్, క్రైం



# మేడారంలో.. శాశ్వత పనులు

వివరాలు2లో..



- రూ.4.20 కోట్లతో బస్ డిపో నిర్మాణం
- శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క
- గట్టమ్మ ప్రాంతంలో బస్టాండ్ ఏర్పాటు
- రూ.50 లక్షలతో మంగపేటలో మినీ బస్టాండ్
- మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్న అధికారులు

దేశంలోనే అతి పెద్ద గిరిజన జాతరగా గుర్తింపు పొందిన మేడారంలో శాశ్వత పనులకు అడుగులు పడుతున్నాయి. ప్రతి రెండేళ్లకోసారి జరిగే ఈ వన దేవతల జాతరకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచేకాకుండా చుట్టు పక్కల రాష్ట్రాలనుంచి కోటికి పైగా భక్తులు తరలి వచ్చి అమ్మవార్లను దర్శనం చేసుకుంటున్నారు. గతంలో కేవలం జాతర సమయంలోనే భక్తుల రద్దీ కనిపించేది. కానీ ఇప్పుడు నిత్యం వేల మంది భక్తులు అమ్మవార్ల దర్శనం కోసం తరలివస్తున్నారు. శని, ఆది వారాల్లో అయితే ఈ సంఖ్య మరింత పెరుగుతోంది. ఈ నేపథ్యంలో మేడారంలో శాశ్వత ఏర్పాట్లు చేపట్టాలన్న వాదన బలంగా వినిపిస్తోంది. గతంలో జాతర జరిగే సమయంలో కోట్ల రూపాయలు వెచ్చించి హడావిడిగా పనులు చేయడం.. తర్వాత వాటిని విస్మరించడంతో అవి కనిపించకుండా పోయేవి. దీంతో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జాతరకోసం కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి వచ్చేది. అయితే దుబారాను అరికట్టాలన్న లక్ష్యంతో స్థానిక శాసన సభ్యురాలు, మంత్రి సీతక్క చొరవతో శాశ్వత పనులు చేపట్టేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. అందులో భాగంగానే మేడారంలో రూ.4.20 కోట్లతో బస్ డిపో నిర్మాణానికి గురువారం మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. మారుమూల గ్రామీణ ప్రాంతాలన్నింటినీ మేడారంతో లింక్ చేస్తూ బస్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు మంత్రి వెల్లడించారు.

–వరంగల్ వాయిస్, ములుగు



8లో..

## కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ అందజేత

## వికసిత్ భారత్ లక్ష్యంగా అడుగులు

- కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చెప్పాలి | ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య



8లో..

# మేడారంలో శాశ్వత పనులు



- రూ.4.20 కోట్లతో బస్ డిపో నిర్మాణం
- శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క
- గట్టమ్మ ప్రాంతంలో బస్టాండ్ ఏర్పాటు
- రూ.50 లక్షలతో మంగపేటలో మినీ బస్టాండ్
- మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్న అధికారులు

**వరంగల్ వాయిస్, ములుగు :** మేడారం అభివృద్ధిపై మంత్రి సీతక్క స్పెషల్ ఫోకస్ పెట్టారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒక సారి నిర్వహించే గిరిజన జాతరకు కోటి మందికి పైగా భక్తులు తరలి రానున్న నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని చర్యలు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. దేవతల దర్శనం, సౌకర్యాల కల్పనతో మేడారానికి మంచే పేరు తీసుకొచ్చేందుకు ఆమె ప్రయత్నిస్తున్నారు. మేడారంలో రహదారుల విస్తరణతోపాటు గద్దెల ప్రాంగణంలో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించాలంటూ ఇప్పటికే అధికారులను ఆధేశించారు. మంత్రి సీతక్క ఆదేశాలతో మాస్టర్ ప్లన్ రూపొందించేందుకు కూడా అడుగులు పడుతున్నాయి. ఇందుకోసం ప్రైవేట్ ఏజెన్సీ పేవలను కూడా వినియోగించుకోవాలంటూ దేవాదాయ శాఖ కమిషనర్ కు ప్రతిపాదనలు సైతం పంపించారు.

### సమస్యలకు చెక్ పెట్టేందుకే..

దాదాపు ఎకరం స్థలంలో నాలుగు దశాబ్దాల క్రితం దాతలు నిర్మించిన గద్దెల ప్రాంగణాన్నే నేటికీ వినియోగిస్తున్నారు. రోజు రోజుకూ భక్తుల సంఖ్య పెరుగుతున్నా గద్దెల ప్రాంగణంలో పెద్దగా మార్పులు లేకపోవడంతో భక్తులకు ఇబ్బందులు తప్పడం లేదు.



జాతర సమయంలో చిన్న చిన్న మార్పులు చేస్తున్నారు తప్ప శాశ్వత అభివృద్ధి పనులను ఇప్పటి వరకు చేపట్టలేదు. దీంతో భక్తుల దర్శనానికి గంటల కొద్ది సమయం పడుతోంది. అమ్మవార్ల గద్దెల ప్రాంగణానికి చేరుకున్న భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు, విశ్రాంతి, ప్రశాంత దర్శనానికి అధిక ప్రాధాన్యం ఇస్తూ త్వరత్వరగా దర్శం కల్పించేలా ఏర్పాట్లు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

### రహదారుల విస్తరణ..

సమ్మక్క, సారలమ్మలను దర్శించుకునేందుకు పస్రా, చింతల్, కొండాయి, తాడ్వాయి మీదుగా మేడారం ప్రవేశించి గద్దెల ప్రాంగణానికి చేరుకునేలా లింకు రోడ్ల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇప్పటికే మేడారం వెళ్లే రహదారుల అభివృద్ధికి రూ.17.50 కోట్లు, గెస్ట్ హౌస్ ల నిర్మాణానికి రూ.3.50 కోట్లు మంజూరు చేసి పనులు చేపట్టారు.

### డిపో నిర్మాణానికి భూమి పూజ..

ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో రూ.4.20 కోట్లతో నూతనంగా నిర్మించనున్న బస్ డిపోకు ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా, ఏఎస్ పి శివం ఉపాధ్యాయలతో కలిసి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క గురువారం భూమి పూజ చేశారు. బస్ డిపో ఏర్పాటుతో మేడారంతోపాటు చుట్టు పక్కల గ్రామాలకు ప్రజలకు ఆర్టీసీ సేవలు అందుబాటులోకి రానున్నాయన్నారు. అదే విధంగా రూ. 50 లక్షలతో మంగపేట మండలంలో మినీ బస్టాండ్ నిర్మాణం, ములుగు గట్టమ్మ ప్రాంతంలో మరో బస్ స్టాండ్ మంజూరు చేసిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు సీతక్క ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ములుగు ప్రాంతంలో నేషనల్ హైవే అందుబాటులోకి రావడం, అదేవిధంగా మారుమూల ప్రాంతాలకు రవాణా సౌకర్యం కల్పించడం ద్వారా ములుగు జిల్లా అతివేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. రూ.400 కోట్లతో పసర సమీపం నుంచి ఛత్తీస్ ఘడ్ బార్డర్ టేకులగూడెం వరకు నిర్మించనున్న నేషనల్ హైవే అందుబాటులోకి రానుందన్నారు. ఏటూరు నాగారంలో బస్ డిపో ఏర్పాటు చేయడం ద్వారా ములుగుతో పాటు ఏటూరు నాగారం చుట్టుపక్కల గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందన్నారు. మంజూరు అయిన బస్ డిపో, నూతన బస్టాండ్ నిర్మాణం మేడారం జాతర వరకు సిద్ధం చేయాలన్నారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభోత్సవం నిర్వహించుకునేందుకు ఏర్పాటు చేయాలని సీతక్క అధికారులకు సూచించారు. నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని తద్వారా ప్రజల గుండెల్లో ప్రభుత్వం చేసిన మంచి పనులు చిరకాలం గుర్తు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాల్మన్ రాజ్, రీజినల్ మేనేజర్ వరంగల్ విజయ భాను, డిప్యూటీ ఆర్ఎంఓ భాను కిరణ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్, డిపో మేనేజర్ అర్పిత, మండల ప్రత్యేక అధికారి, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యపై ప్రత్యేక శ్రద్ధ

- ఉత్తీర్ణత శాతం పెంచేందుకు చొరవ చూపాలి
- పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క

**వరంగల్ వాయిస్, ములుగు :** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని రాష్ట్ర పంచాయతి రాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. గురువారం ఏటూరు నాగారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల భవనంలో నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ లను మంత్రి సీతక్క పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా పాఠశాలలు పునః ప్రారంభం అయిన రోజునే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలను అందించడం గొప్ప విషయమన్నారు. పిల్లలు ఆరోగ్యకరంగా ఉండేందుకు వారికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ సీహెచ్ మహేందర్ జి, ఏఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




# రామప్పలో కాళేశ్వరం ప్రాజెక్టు ఎంక్వైరీ కమిషన్ చైర్మన్

- ప్రత్యేక పూజలు చేసిన పీసీ ఘోష్



**వరంగల్ వాయిస్, వెంకటాపూర్ :** వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయాన్ని గురువారం కాళేశ్వరం ప్రాజెక్టు ఎంక్వైరీ కమిషన్ చైర్మన్, మాజీ సుప్రీం కోర్టు న్యాయమూర్తి పీసీ ఘోష్ దంపతులు సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు హరీశ్ శర్మ, ఉమా శంకర్, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ మండపంలో అర్చకులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ఈఓ బిళ్ళ శ్రీనివాస్ శాలువాతో సత్కరించారు. ఆలర విశిష్టతను టూరిస్ట్ గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వివరించారు. ఈ సందర్భంగా పీసీ ఘోష్ మాట్లాడుతూ.. పురాతనమైన రామప్ప ఆలయం శిల్పకళా సంపద అద్భుతంగా ఉందన్నారు. యునెస్కో గుర్తింపు పొందిన ఆలయానికి చాలా మంది పర్యాటకులు వస్తున్నారని, ఆలయం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం రామప్ప సరస్సును సందర్శించారు. వారి వెంట ఇరిగేషన్ సీఈ శ్రీనివాస్ రెడ్డి, ఈఈలు జగదీష్, నారాయణ, డీఈ రవిందర్ రెడ్డి, ఏఈ జయంతి, తహసిల్దార్ గిరి బాబు, ఆర్ఐ విజేందర్, సీఐ సురేష్, ఎస్సై సతీష్, పోలీస్, కోర్టు, రెవెన్యూ, దేవాదాయ, పురావస్తు, టూరిజం శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసికోల్లాసం

- ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి
- ఘనంగా ట్రాన్స్ కో, డిస్కమ్స్ స్పోర్ట్స్ మీట్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** క్రీడలతో మానసికంగా, శారీకంగా చురుకుగా ఉంటామని, మరింత ఉత్తేజంగా పనిచేస్తామని ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు. స్పోర్ట్స్ కౌన్సిల్ వరంగల్ ఆధ్వర్యంలో గురువారం జేఎన్ఎస్ స్టేడియంలో తెలంగాణ ట్రాన్కో , డిస్కమ్స్ కు సంబంధించి 2025-2026 సంవత్సరానికి ఇంటర్ సర్కిల్ కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి విచ్చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. ముందుగా స్పోర్ట్స్ కౌన్సిల్ ఏర్పాటు చేసిన జెండాను ఆవిష్కరించారు. అనంతరం సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ.. వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ అందించడంలో భాగంగా ఒత్తిడి తగ్గించుకోవడానికి ఆటలు ప్రముఖ పాత్ర వహిస్తాయన్నారు. ఆటలపోటీల వలన విద్యుత్ శాఖల మధ్య మరింత స్నేహ పూర్వక బంధం బలపడుతుందన్నారు. ఎవరు గెలిచినా, ఓడిన అన్నదమ్ముళ్లు అనే భావన ఉండాలని సూచించారు. వృత్తితో పాటు మీకు ఇష్టమైన ఆటలు కొనసాగిస్తున్నారని తెలిపారు. తనకు క్రీడల అంటే చాల ఇష్టం అని చెప్పుకొచ్చారు. గెలుపోటములు సహజమని అందరు టీం స్పిరిట్ తో ఆడాలని పిలుపునిచ్చారు. ఈ పోటీలలో 12 కబడ్డీ జట్లు, తొమ్మిది బాల్ బ్యాడ్మింటన్ జట్లు పాల్గొంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ ఇంచార్జి డైరెక్టర్లు బి.అశోక్ కుమార్, టి.సదర్ లాల్, వి.తిరుపతి రెడ్డి, హనుమకొండ ఎస్ఈ పి.మధుసూదన్ రావు, డీఈ టెక్నికల్ ఎ.విజయేందర్ రెడ్డి, స్పోర్ట్స్ ఆఫీసర్ ఎన్.జగన్నాథ్, ట్రెజరర్ ఎం.సంతోష్, కౌన్సిల్ సభ్యులు ఎండి.యాకుబ్ పాషా, వి.సునీల్ కుమార్, ఈ.ప్రేమ్ కుమార్ అన్ని సర్కిళ్ల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యను అందించడంతోపాటు యూనిఫార్మ్స్, పాఠ్యపుస్తకాలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నదని 42 వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ తెలిపారు. గురువారం రోజున 42వ డివిజన్ లోని రంగశాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఉరుసు సుభాష్ నగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చిన యూనిఫార్మ్స్, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ లను 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ ముఖ్య అతిథిగా విచ్చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మంచి నైపుణ్యత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని వారంతా నాణ్యమైన విద్యను అందిస్తున్నారని అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులందరికీ ఉచితంగా స్కూలు యూనిఫార్మ్స్ లతో పాటు పాఠ్యపుస్తకాలు మరియు నోట్ బుక్స్ లను అందిస్తున్నదని అన్నారు. ఇవే కాకుండా విద్యార్థులందరికీ మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా అమలు చేస్తుందని తెలిపారు. కావున మన 42వ డివిజన్ లో ని తల్లిదండ్రులంతా కూడా వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించాలని గుండు చందన పూర్ణచందర్ కోరారు. ఈ కార్యక్రమంలో రంగసాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ బోయినపల్లి సూర్యకళ, రంగశాయిపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఊటుకూరి అశోక్, పాఠశాల చైర్ పర్సన్ కవిత, ఉరుసు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.పూసారాం, ఉపాధ్యాయులు ఆకుతోట శ్రీనివాస్, కే శ్రీనివాస్ రెడ్డి, కృష్ణమూర్తి, రాజకుమారి, ఉరుసు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నళినిలతో పాటు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## సాయిబాబా ఆలయంలో నూతన సీఐల ప్రత్యేక పూజలు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నూతనంగా బాధ్యతలు చేపట్టిన సుబేదారి, హనుమకొండ పోలీస్ స్టేషన్లో సీఐలుగా ఎం.రంజిత్ కుమార్ , ఎం.శివకుమార్ లు బాధ్యతలు స్వీకరించిన తర్వాత సాయిబాబా మందిరానికి విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మందిరానికి విచ్చేసిన వీరికి ఆలయ చైర్మన్ మతుకుమల్లి హరగోపాల్ ఆలయ ధర్మకర్తలు వెయ్యి గండ్ల రమేష్, నిమ్మల శ్రీనివాస్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలకగా పూజారులు కిషోర్ శర్మ, మణిశర్మ,, చందులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం చైర్మన్ బాబా శేష వస్త్రాలు అందజేసి ఆశీర్వదించారు. మందిర పీఆర్ఓ నిమ్మల శ్రీనివాస్ మందిరంలో పర్వదినాలలో నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాలతో పాటు ప్రతి ఏటా నిర్వహిస్తున్న అనేక సేవా కార్యక్రమాల వివరాలను తెలియజేశారు.



## బస్ పాస్ చార్జీల పెంపు ఉపసంహరించుకోవాలి

### ఏఐఎఫ్ డీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున

**వరంగల్ వాయిస్, హనుమకొండ:** తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ సంస్థ సాధారణ ప్రజలు, విద్యార్థుల బస్ పాస్ చార్జీలు 20శాతం పెంపు వల్ల పేద ప్రజలపై పెను భారం పడుతుందని పెంచిన చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఏఐఎఫ్ డీఎస్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్ పాస్ చార్జీలు పెంచి ఒక్కో ప్రయాణికుడు పై ప్రతి నెల 200 వందల నుంచి 300 రూపాయలు భారం మోపిందని, ఆర్టీసీ బస్సుల్లో పేద మధ్య తరగతి ప్రజలు మాత్రమే ప్రయాణిస్తారని వారికి రాయితీలను ఇవ్వాల్సింది పోయి వారిపై భారం పెంచేలా చార్జీలు పెంచారని, పాలక ప్రభుత్వాలు కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ ప్రజలపై చార్జీల భారం మోపుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు ఉచితంగా ఆర్టీసీలో కోట్లాది మందికి రవాణా సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పుకుంటూ ఆర్టీసీ పై ఆధారపడి రోజు జీవన ప్రయాణం కొనసాగించే వారికి ఆర్థికభారం కలిగేలా ఈ చార్జీల పెంపు ఉందని, వెంటనే ఈ చార్జీల పెంపుపై ప్రభుత్వం టీజీ ఆర్టీసీ సంస్థ పునరాలోచించి పెంచిన చార్జీలను తగ్గించాలని, ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి ఆర్టీసీలో విద్యార్థులకు ఉచిత బస్ పాసులు ఇవ్వాలని గడ్డం నాగార్జున డిమాండ్ చేశారు.



## అంగన్వాడీ బాట ర్యాలీ

**వరంగల్ వాయిస్, రఘునాథ్ పల్లి :** స్థానిక గ్రామంలో అమ్మబాట అంగన్వాడీ బాట ర్యాలీ నిర్వహించారు. ఇందులో మూడు సంవత్సరాల నిండిన పిల్లలందరినీ అంగన్వాడీలో చేర్పించాలని ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా అంగన్వాడి కేంద్రంలో ఆటపాట ద్వారా ఆట పాట కథ సుజాత సృజనాత్మకత శాస్త్రీయ పరిజ్ఞానం నేర్పుతామన్నారు. పరిశుభ్రత పిల్లలు ఎదుగుదలకు అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందజేస్తామని తల్లులకు గర్భిణీ బాలింతలకు ఎగ్గుతో బిర్యాని చేసి పెట్టడం జరిగింది.

## అమెరికాలో భారతీయ విద్యార్థి పై అమానుషం



- తీవ్రంగా ఖండించిన బీకేఎంయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు

**వరంగల్ వాయిస్, వరంగల్:** ఇటీవల అమెరికాలో భారతీయ విద్యార్థి పై అక్కడి అధికారులు అమానుషంగా ప్రవర్తించిన తీరు అత్యంత గర్హనీయమని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. న్యూ జెర్సీ స్టేట్ న్యూవార్క్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ లో అధికారులు భారతీయ విద్యార్థిని అమానుషంగా కిందపడేసి చేతికి సంకెళ్లు వేసి కనీస మానవత్వం లేకుండా అత్యంత కిరాతకంగా వ్యవహరించడం దారుణంగా ఉందన్నారు. ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఎన్నో కలలు కంటూ వెళ్లిన విద్యార్థులకు కన్నీరే మిగిలిందన్నారు. ఇలాంటి దుస్సంఘటనలు తరచుగా జరుగుతున్నాయని భారతీయులకు సంకెళ్లు వేసి ఇండియాకు పంపిన ఘటనలు దేశ ప్రతిష్టను దిగజార్చుతున్నాయన్నారు. అమెరికా ప్రభుత్వ అధికారుల దుష్ట విధానాలతో అమెరికాలో విద్య నభ్యసిస్తున్న మన దేశ విద్యార్థులు భయాందోళనలకు గురి అయ్యే పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు . అమెరికా వీసా నిబంధనలు భారతీయ ప్రయాణికులతో అధికారుల తీరు అవమానకరంగా ఉందన్నారు. ట్రంప్ ఏలుబడిలో ఇలాంటి సంఘటనలతో ఇండియన్స్ అనేక ఇబ్బందులకు గురవుతున్న కేంద్ర ప్రభుత్వం తగిన విధంగా స్పందించకపోవడం విచారకరమన్నారు. అమెరికా ఎన్నికల సమయంలో అబ్ కీ బార్ ట్రంప్ సర్కార్ అని ఎంతో గొప్పగా ప్రచారం చేసిన మన ప్రధాని నరేంద్ర మోడికి ఇది కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తగిన విధంగా స్పందించి భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా భారత్ కీర్తి ప్రతిష్టలకు భంగం వాటిల్లకుండా తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు.



## ఘనంగా నూతన విద్యా సంవత్సరం ప్రారంభోత్సవ వేడుకలు

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కరీమాబాదులో నూతన విద్యా సంవత్సరం ప్రారంభోత్సవ వేడుకలు పండుగ వాతావరణం లో నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి పేరెంట్స్ టీచర్స్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో విద్య వినయం సరైన విధంగా అందితే వారి భవిష్యత్తు బంగారు మయం అవుతుందని ప్రతి విద్యార్థి పరిశుభ్రత పాటించడానికి బాల్య దశలోనే ఉపాధ్యాయులు తగు సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు. పాఠశాల ఆవరణలో ఎగుడు దిగుడు లేకుండా సమాంతరం చేయడానికి మొరం పోయిస్తానని తెలిపారు. మధ్యాహ్న భోజనం నిర్వహణ పట్ల ఇంకాస్త శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులను కోరారు. మాజీ ఎస్ఎంసీ చైర్మన్ అక్తర్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తన సంపూర్ణ సహకారాన్ని అందిస్తానని తెలిపారు. కార్పొరేటర్ మరుపల్ల రవి చేతుల మీదుగా విద్యార్థులకు నూతన పాఠ్య పుస్తకాలను యూనిఫారంలను అందజేశారు. కరుణ కమలాకర్ల సహకారంతో విద్యార్థులకు స్వీట్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీసీ చైర్మన్ రాజేశ్వరి హెడ్మాస్టర్ జయప్రకాష్ ఉపాధ్యాయులు రేఖ, భాగ్యలక్ష్మి ,సంధ్యారాణి, సుకన్య, భిక్షపతి, ఉమాకుమారి, వీరేంద్ర ప్రసాద్, జ్యోతిర్మయి, పేరెంట్స్, విద్యార్థులు పాల్గొన్నారు.



## నమీండ్ల శ్రీనివాస్ కు శుభాకాంక్షలు వెల్లువ

**వరంగల్ వాయిస్, హనుమకొండ:** టీపీసీసీ ఉపాధ్యక్షుడిగా నియామకమైన సందర్భంగా నమీండ్ల శ్రీనివాస్ ను వారి స్వగృహంలో కలిసి 56 డివిజన్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 56 డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ కందుకూరి రజినీకాంత్, టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ బీరం రవీందర్ రెడ్డి, 56 వ డివిజన్ ప్రెసిడెంట్ బొమ్మ చంద్రమౌళి గౌడ్, కల్లు గీత విభాగం జిల్లా అధ్యక్షుడు, యువజన నాయకుడు కందుకూరి మహేందర్, మాజీ డివిజన్ ప్రెసిడెంట్ గిన్నారపు రాజు, ఇమ్మడి అశోక్ బాబు, కందుకూరి ప్రవీణ్, ఇమ్మడి నూతన్ బబ్లు, కే.ఆశిష్ తదితరులు పాల్గొన్నారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
గురువారం, జూన్ 12, 2025

# పండగ వాతావరణంలో పాఠశాలలు పునః ప్రారంభం



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండల కేంద్రంలో గురువారం పండగ వాతావరణంలో జయశంకర్ బడి బాట, సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో భాగంగా అధికారులు పాఠశాలలను పునః ప్రారంభించారు. వేసవి సెలవుల అనంతరం మొదటి రోజున పాఠశాలలను ప్రత్యేకంగా అలంకరించారు. మండల విద్యాశాఖ అధికారి కే.హనుమంతరావు ఆధ్వర్యంలో విద్యార్థులపై పూలు చల్లుతూ అధికారులు, ఉపాధ్యాయులు స్వాగతం పలికారు. పాఠశాలల పునః ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న పరకాల ఆర్డీఓ కే.నారాయణ విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ.విమల, ప్రత్యేక అధికారి నవీన్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ, ఆర్ ఐ శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా అధ్యాపకుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** పర్వతగిరి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ (ఎంఎల్ టీ) గ్రూపులో కాంట్రాక్టు పద్ధతిలో విద్యా బోధన చేయడానికి మహిళ అధ్యాపకుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పర్వతగిరి కేజీబీవీ స్పెషలాఫీసర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టులకు మహిళా అధ్యాపకులు దరఖాస్తు చేసుకోగలరని మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి తెలియజేశారు. దరఖాస్తుదారులు ఎంఏ ఇంగ్లీష్, బీఈడీ, ఎండీ పాథలజీ, బీఫార్మసీ, ఎంఎస్సీ జెనటిక్స్, ఎంబీబీఎస్, బీఎచ్ఎంఎస్, పీజీడీ క్లినికల్ బయో కెమిస్ట్రీ అర్హతలున్న అభ్యర్థులు దరఖాస్తులను పాఠశాలకి నేరుగా వచ్చి ఈనెల 13 నుంచి 17 లోపు అందజేయాలని కోరారు.

# స్వదేశీ ఆయుధాలతో సైన్యం సాహసం

## మోడీ పాలనపై బీజేపీ శ్రేణుల ప్రశంసలు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్:** "ఆపరేషన్ సింధూర్ ద్వారా దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటామని," బీజేపీ రాష్ట్ర కోశాధికారి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో మోడీ ప్రభుత్వ 11 ఏళ్ల పాలన సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, అవినీతి రహిత పాలన, ఆర్థిక ప్రగతి ఫలాలను పార్టీ శ్రేణులు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. బీజేపీ 11ఏళ్ల పాలనలో దేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా అవతరించిందని ఆయన పేర్కొన్నారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు బీజేపీలో చేరారు. వారికి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, వద్దిరాజు రామచంద్ర రావు, బీజేపీ మహిళా జిల్లా కార్యదర్శి హిందూ భారతిలతో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**వరంగల్ వాయిస్, గణపురం :** చెల్పూర్ 11 కేవీ ఏజీఎల్ ఫీడర్ లో విద్యుత్ లైన్ మరమ్మతులు, చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం జరుగు తున్నాయి, కాబట్టి, శుక్రవారం ఉదయం 08:00 గంటల నుంచి  మధ్యాహ్నం 01:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది గణపురం మండల ఏఈ కె. వెంకటరమణ తెలిపారు. కాబట్టి, ఆ ఫీడర్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు విద్యుత్ అంతరాయానికి సహకరించాలని కోరారు.

# వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్

## దామెరలో రైతులకు మార్గనిర్దేశం

**వరంగల్ వాయిస్, దామెర :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు భారత వ్యవసాయ మంత్రిత్వ శాఖ, భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి (ICAR) ఆధ్వర్యంలో 'వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్' కార్యక్రమాన్ని కేవీకే మామునూరు వారు దామెర గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పశు వైద్య శాస్త్రవేత్త డా.జే సాయికిరణ్, రైతులకు 2025 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ముందస్తు వ్యవసాయ, పాడి పశువుల ప్రణాళికను వివరించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశాలను తెలియజేస్తూ, ప్రతి రైతు ఈ సూచనలను పాటిస్తూ అధిక లాభాలు పొందాలని కోరారు.ప్రధాన శాస్త్రవేత్త (సస్య రక్షణ) డా.ఇండోరియా మాట్లాడుతూ వ్యవసాయంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం గురించి చర్చించి, వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు ఒకే పంటకు బదులుగా వివిధ రకాల పంటలను సాగు చేయడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవాలని సూచించారు. వరి, మొక్కజొన్న, పత్తితో పాటు ఆముదం, నువ్వులు, కుసుమ వంటి నూనె గింజల పంటలు, పప్పు దినుసులను కూడా సాగు చేసుకోవాలని తెలిపారు. ఎన్ ఎఫ్ఎస్ఎం కన్సల్టెంట్ అధికారి పి.సారంగం మాట్లాడుతూ, వ్యవసాయంలో నూతన సాంకేతికతతో ముందుకు సాగాలని రైతులకు పిలుపునిచ్చారు. వరి, మొక్కజొన్నలో కొత్త రకాలను రైతులకు తెలియజేస్తూ, వివిధ



పంటలలో పాటించాల్సిన మెళకువలను వివరించారు. సస్యరక్షణకు ట్రైకోడెర్మా వంటి జీవ నియంత్రిక కారకాలను వినియోగించడం ద్వారా సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, జీవ ఎరువులను విరివిగా ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ సాయి కిరణ్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి రైతులకు వివరించారు. ఏఓ రాకేష్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమం చివరలో రైతులు తమ సమస్యలను శాస్త్రవేత్తల బృందంతో పంచుకున్నారు. శాస్త్రవేత్తలు వాటికి తగిన సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, శాస్త్రవేత్తలు డా.ఇండోరియా, డా.సాయికిరణ్, పి.సారంగపాణి, సాయి చంద్ (యంగ్ ప్రొఫెషనల్), ఏఓ రాకేష్, ఎఈఓ జగదీష్, అరుణ్ తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# అంబాల గ్రామంలో దారి కబ్జా

## కలెక్టర్‌కు రైతుల ఫిర్యాదు



**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** హనుమకొండ: హనుమకొండ జిల్లా, కమలాపూర్ మండలం, అంబాల గ్రామానికి చెందిన పలువురు రైతులు తమ గ్రామ బాట కబ్జాకు గురైందని కలెక్టర్ ప్రావీణ్యకు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు గత కొంతకాలంగా ఈ బాటను కబ్జా చేసి అక్రమంగా ప్రహరీ గోడ నిర్మాణం చేపడుతున్నారని రైతులు ఆరోపించారు. ఈ కబ్జా కారణంగా కేశవాపూర్ రోడ్డు గుండా తమ పంట పొలాలకు వెళ్లే రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. బాట చిన్నదిగా మారడంతో ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ వాహనాలు వెళ్లడానికి సమస్యలు ఎదురవుతున్నాయని, తమ పొలాలకు చేరుకోవడం కష్టంగా మారిందని రైతులు వాపోయారు.ఈ



వి షయం పై తక్షణమే విచారణ చేపట్టి, బాట కబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు తీ సు కో వా ల ని డిమాండ్ చేశారు.

# ఇందిరమ్మ రాజ్యంలో నెరవేరుతున్న పేదల సొంతింటి కల



**వరంగల్ వాయిస్, పరకాల :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేదల సొంతింటి కల నెరవేరుతుందని, దీంతో లబ్ధిదారులు ఆనందంగా ఉన్నారని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. గురువారం పరకాల పట్టణంలోని తొమ్మిదవ వార్డులో లబ్ధిదారుల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరకాల అభివృద్ధి ప్రదాత శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి నాయకత్వంలో అర్హులైన పేదలందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంకుమేశ్వర అలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వర్ రావు సమన్వయ కమిటీ సభ్యులు చందుపట్ల రాఘవ రెడ్డి, 9వ వార్డు ఇంచార్జి ఇందిరమ్మ కమిటీ సభ్యులు దార్న వేణుగోపాల్, సిలువేరు చిరంజీవి, వెలదండి సురేష్, 9వ వార్డు ఆఫీసర్ బాషబోయిన మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట.. అంగన్వాడీ బాట

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** నగరంలోని 32వ డివిజన్ లో అమ్మ మాట – అంగన్వాడి బాట కార్యక్రమంలో  స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి పాల్గొన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 32వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి  స్థానిక డివిజన్ లో అమ్మ మాట – అంగన్వాడి బాట కార్యక్రమం ప్రారంభించారు. కార్పొరేటర్ పల్లం పద్మ రవి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నూతన సంవత్సరానికి గాను అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా అమ్మ మాట అంగన్వాడీ బాట జూన్ 15 నుంచి 17 వరకు అంగన్వాడీ సేవలలో భాగంగా అనుబంధ పోషకాహారం, పిల్లల పెరుగుదల పర్యవేక్షణ, పూర్వ ప్రాథమిక విద్య, పోషకాహారం – ఆరోగ్య విద్య వంటి సేవలను అంగన్వాడి కేంద్రాలలో అందిస్తున్నారని అన్నారు. గురువారం నుంచి అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకి భోజనంలో ప్రతి బుధవారం బిర్యానీ కోడిగుడ్లు, పోషకాహారాలను చిన్న పిల్లలకు,  గర్భిణీలకు  అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా అక్కడికి వచ్చిన మిగతా  పిల్లలు తల్లిదండ్రులతో  స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం శిశు సంక్షేమ శాఖ ద్వారా శిశువుల, గర్భిణీలకు ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో అన్ని రకాల పోషక ఆహారాలలో అందిస్తున్నామన్నారు.



అదేవిధంగా ప్రతిరోజు క్రమం తప్పకుండా అంగన్వాడీకి పంపించి అక్కడ ఇచ్చే పోషకాహారం తీసుకునేలా చూడాలని తద్వారా పిల్లల ఆరోగ్యంగా ఉంటారని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రంలో చిన్న పిల్లలకి ఉచితంగా  పలకల పంపిణీ మండ సుజాత  చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తో సూపర్వైజర్ ఎం.రమాదేవి, అంగన్వాడీ కేంద్రం టీచర్స్ విజయలక్ష్మి, కళ్యాణి, సబిత, స్వరూప, సరిత,  లతా, సునీత, ఆశా వర్కర్లు, మహిళల, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేడుకగా పాఠశాల పునఃప్రారంభ వేడుకలు

## విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాల పంపిణీ




**వరంగల్ వాయిస్, పరకాల:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం పాఠశాలల పునఃప్రారంభాన్ని పండగ వాతావరణంలో నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరకాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చిలువేరు సురేందర్ అధ్యక్షతన ఘనంగా వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కె.విజయ భాస్కర్, ప్రారంభ వేడుకలను ఘనంగా నిర్వహించిన ప్రధానోపాధ్యాయుడికి, ఉపాధ్యాయులందరికీ అభినందనలు తెలియజేశారు. మండల అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ, పిల్లలందరూ క్రమశిక్షణతో మెలగాలని, ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ఇస్తానని ప్రకటించారు. అనంతరం, మండలంలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిలువేరు సురేందర్ మరియు నాగారం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నామాని సాంబయ్యలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, చదువుతో పాటు క్రీడల్లోనూ ఉన్నత స్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు. మండల విద్యాధికారి రమాదేవి మాట్లాడుతూ, విద్యా సంవత్సరం ప్రారంభ వేడుకలు ఘనంగా ప్రారంభం కావడం సంతోషదాయకమన్నారు. మండల నోడల్ ఆఫీసర్ నామాని సాంబయ్య ఈ విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ కాంప్లెక్స్ హెచ్ఎం చక్రవర్తుల మధు ప్రారంభ వేడుకలు ఘనంగా జరగడం శుభసూచకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా, మండల ప్రత్యేక అధికారి మరియు ఎంపీడీఓ చేతుల మీదుగా విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మెడికల్ అధికారి మాధవి, పాఠశాల ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, వీఓలు తదితరులు పాల్గొన్నారు.

# మైలారంలో ఘనంగా 'బడిబాట' కార్యక్రమం



**వరంగల్ వాయిస్, శాయంపేట:** శాయంపేట మండలం మైలారంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాల పునఃప్రారంభ వేడుకలను అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించారు. నూతన విద్యా సంవత్సరానికి స్వాగతం పలుకుతూ, పాఠశాలను మామిడి తోరణాలు, బెలూన్లతో అలంకరించి పండుగ వాతావరణాన్ని తలపించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ. మనోజ్ కుమార్ అధ్యక్షతన బృహత్ తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశాన్ని కూడా ఈ రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా సంక్షేమ అధికారిణి, శాయంపేట మండల పరిషత్ ప్రత్యేక అధికారిణి జయంతి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఫణి చంద్ర, మండల విద్యాశాఖ అధికారి గడ్డం భిక్షపతి, ఐసీడీఎస్ సీడీపీఓ స్వాతి పాల్గొన్నారు. మండల పరిషత్ ప్రత్యేక అధికారిణి జయంతి మాట్లాడుతూ, పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచి, వారికి నాణ్యమైన విద్యను అందించడానికి అందరూ భాగస్వాములమై కృషి చేయాలని పిలుపునిచ్చారు. పిల్లల బంగారు భవితకు బాటలు వేద్దామని ఆమె తెలియజేశారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఫణిచంద్ర మాట్లాడుతూ, పిల్లల సర్వతోముఖాభివృద్ధి ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే సాధ్యమవుతుందని, దానిని అందరూ వినియోగించుకోవాలని సూచించారు. మండల విద్యాశాఖ అధికారి గడ్డం బిక్షపతి మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరం మైలారం పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్య అమలు జరుగుతుందని వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలను అందరి సమక్షంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.మనోజ్ కుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మంజుల, శాయంపేట మండల ప్రత్యేక అధికారిణి జయంతి, మండల అభివృద్ధి అధికారి ఫణి చంద్ర, మండల విద్యాశాఖ అధికారి గడ్డం భిక్షపతి, ఐసీడీఎస్ సీడీపీఓ స్వాతి, ఉపాధ్యాయులు నాగ సుభాషిణి, రమేష్, సంధ్యారాణి, అరుణ్ కుమార్, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

## జడ్పీ సీఈవో విద్యాలత



**వరంగల్ వాయిస్, కమలాపూర్:** ప్రభుత్వ పాఠశాలల్లోనే నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉంటారని, కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని జిల్లా పరిషత్ (జడ్పీ) సీఈవో విద్యాలత సూచించారు. భీంపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించిన పాఠశాల ప్రారంభ వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ, ప్రాథమిక విద్య పునాది వంటిదని, కావున ఉపాధ్యాయులు దీనిని బలోపేతం చేయాలని కోరారు. ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఆమె పేర్కొన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) బాబు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన, ఒత్తిడి లేని విద్యను అందిస్తాయని, కాబట్టి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల ప్రయోజనాల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించేలా ఉపాధ్యాయులు ప్రచారం చేయాలని ఆయన అన్నారు. మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ మాట్లాడుతూ, భీంపల్లి పాఠశాల ఉపాధ్యాయ బృందం అందరికంటే ముందుగానే మార్చి నెలలోనే బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించినందుకు సిబ్బందిని అభినందించారు. పాఠశాల అభివృద్ధికి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాటికొండ వీరస్వామి మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు ఎంతో సహకరిస్తున్నారని, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్స్ పంపిణీ చేశారు. ప్రీ-ప్రైమరీ తరగతి గదిని విద్యార్థుల తల్లిదండ్రులచే ప్రారంభింపజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం వాణి, జడ్పీహెచ్ఎస్ భీంపల్లి ప్రధానోపాధ్యాయులు రవి, గ్రామ కార్యదర్శి ఝాన్సీ, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, జ్యోత్స్న, సుజాత, ప్రీ-ప్రైమరీ టీచర్లు పూజిత, కవిత, ఏపీఏఎం, స్వయం సహాయక సంఘాల సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు హాజరయ్యారు.

# బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి

## డీసీపీఓ నాగవాణి పిలుపు




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్:** పిల్లలను పనిలో కాకుండా బడిలో చేర్పించి, వారికి విద్యను అందించి మంచి పౌరులుగా సమాజానికి అందించాలని జిల్లా బాలల సంరక్షణ అధికారిణి (డీసీపీవో) నాగవాణి విజ్ఞప్తి చేశారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని మహిళా శిశు సంక్షేమ శాఖ, న్యాయవాదుల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. "పనులు మాన్పించి...బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి" అనే నినాదాలతో ర్యాలీ హోరెత్తింది. ఈ సందర్భంగా డీసీపీవో నాగవాణి మాట్లాడుతూ, బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి, వారిని పాఠశాలల్లో చేర్పించడం ద్వారా బంగారు భవిష్యత్తును అందించవచ్చని ఆమె అన్నారు. ఈ అవగాహన ర్యాలీలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ, న్యాయవాదులు, అంగన్‌వాడీ టీచర్లు, బరోసా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుడి కుటుంబానికి 'ఇందిరమ్మ ఇల్లు'



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన నర్సంపేట డివిజన్ విద్యార్థి జేఏసీ చైర్మన్ బొక్కల నరసింహారావు – మౌనిక కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం తరపున "ఇందిరమ్మ ఇల్లు" మంజూరు పత్రాన్ని అందజేశారు. నర్సంపేట శాసనసభ్యుడు దొంతి మాధవరెడ్డి సూచన మేరకు, కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి ఆదేశాలతో పాపయ్యపేట గ్రామ పార్టీ అధ్యక్షులు కంచ ప్రభాకర్, నాయకులతో పాటు గ్రామ రెవెన్యూ కార్యదర్శి రాజు గురువారం చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామంలో ఈ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కంచ ప్రభాకర్ మాట్లాడుతూ బొక్కల నరసింహారావు పీడీఎస్ యూ విద్యార్థి సంఘ నాయకుడిగా తెలంగాణ మలిదశ ఉద్యమంలో విద్యార్థులకు నాయకత్వం వహించారని, పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో అలుపెరుగని పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. నర్సంపేట డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో గత ఉద్యమ సమయంలో మూడు సంవత్సరాలుగా నిరవధికంగా కొనసాగిన రిలే నిరాహార దీక్షల్లో మొదటి రోజు నుంచి చివరి రోజు వరకు పాల్గొని, విద్యార్థి లోకాన్ని సైతం భాగస్వామ్యులను చేశారని ఆయన కొనియాడారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రశంసలు, గత ప్రభుత్వపై విమర్శలు గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం మాటలకు, ఉపన్యాసాలకు మాత్రమే పరిమితమైందని, తెలంగాణ కోసం కొట్లాడిన నిజమైన ఉద్యమకారులకు ఇళ్లు, రేషన్ కార్డులు, సరైన గుర్తింపు, గౌరవాన్ని ఇవ్వలేకపోయిందని కంచ ప్రభాకర్ విమర్శించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తోందని, నిబంధనలకు అనుగుణంగా ఇళ్లు నిర్మించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ వార్డు మెంబర్ మేడి సంతోష్ కుమార్, అబ్బదాసి సదాకర్, అబ్బదాసీ యాకయ్య, జిల్లా ఎస్సీ సెల్ నాయకుడు కన్నం సందీప్, మండల యూత్ నాయకులు మేడి సాయి, వినోద్, ఇందిరమ్మ కమిటీ మెంబర్ కన్నం కుమార్, కాంగ్రెస్ యువ నాయకుడు గుండె చంటి పాల్గొన్నారు.

# సొసైటీ ఎన్నికలు నిర్వహించాలి



**వరంగల్ వాయిస్, రఘునాథ్ పల్లి :** ఎంతమంది పాలకులు మారినా తమ గొల్లకురుమల బతుకులు మాత్రం మారడం లేదని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం (GMPS) నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. రఘునాథపల్లి మండలంలోని కోడూరు, గబ్బేట, కంచనపల్లి గ్రామాలలో గురువారం నిర్వహించిన సమావేశాల్లో GMPS మండల అధ్యక్షుడు గుండా వెంకటయ్య, కార్యదర్శి గద్ద రాజు ఈ వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం ప్రతి గొల్లకురుమ సభ్యునికి గొర్రెల పంపిణీ చేపడతామని ఐదు సంవత్సరాలు హడావిడి చేసిందని, అయితే "సచ్చే గొర్రెలను" పంపిణీ చేస్తూ, గొల్లకురుమలను కోటీశ్వరులు చేస్తామని వేలాది మందితో డీడీలు తీయించి సంవత్సరాలు గడిచినా గొర్రెల పంపిణీ చేపట్టలేదని నాయకులు ఆరోపించారు. తమ డబ్బులు తమకు ఇవ్వండని అడిగిన గొర్రెల కాపారుల పైన కేసులు పెట్టి మోసం చేసిన పరిస్థితి ఉందని వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గొల్లకురుమలకు కాగితాలలో బడ్జెట్ ఫుల్లుగా కేటాయించినట్లు కనిపించినా, ఎక్కడా రూపాయి కూడా ఖర్చు పెట్టిన దాఖలాలు లేవని వారు పేర్కొన్నారు. ఇప్పటికీ రెండు సంవత్సరాలు గడుస్తున్నా తమ గొర్రెలకు నట్టల మందులు, పశువైద్యశాలలో మందులు లేక డాక్టర్లు ఇతర మెడికల్ షాపులకు చిట్టీలు రాస్తున్నారని తెలిపారు. సంచార వాహనం 1962 పేరుకు మాత్రమే ఉందని, వాహనంలో డీజిల్ ఉండడం లేదని, అందులో పనిచేసే సిబ్బందికి జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర వ్యాక్సిన్లు ఇచ్చిన దాఖలాలు కూడా లేవన్నారు. గొర్రెల కాపారులు ప్రమాదవశాత్తు చనిపోతే ఎక్స్-గ్రేషియా అందడం లేదని వారు వాపోయారు. సొసైటీ ఎన్నికలు నిర్వహించకుండా పదేళ్లు గడిచినా, ఎన్నికల కోసం రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఎన్నికల అధికారులు చొరవ చూపించడం లేదని GMPS నాయకులు విమర్శించారు. ఈ కార్యక్రమంలో కేమీడి యాదగిరి, కర్రె యాదగిరి, మద్దూరి రాంనర్సయ్య, వెంకటాచలం, జిట్టాబోయన రాజు, కేమీడి వీరయ్య, మేకల ఐలయ్య పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీకి సన్మానం




**వరంగల్ వాయిస్, పరకాల :** ఎరువులు, పురుగుమందులు, విత్తనాల డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన అరుణ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ సీడ్స్ ప్రొప్రైటర్ గందె వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా నవత బ్రదర్స్ శివాజీని, కోశాధికారి మల్లికార్జున ట్రేడర్స్ ఎర్ర లక్ష్మణ్ లను పరకాల మండల ఆర్యవైశ్య సంఘం తరఫున పరకాల అరుణ ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ షాప్ ఆవరణలో ఆర్యవైశ్య సంఘ సోదరులు, వ్యాపారులు మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్యవైశ్య సంఘ నాయకులు సూర్యదేవర సదానందం, తమ్మిశెట్టి వెంకన్న, శ్రీరాం రవీందర్, ఇరుకుల్ల లక్ష్మణ్,ఎర్రం విద్యాసాగర్, దేవ సతీష్, శ్రీమన్నారాయణ, పాత రవీందర్, కొండ్ల విజయ్, ఎల్లంకి సతీష్, పుల్లూరు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ బంగ్లా పనుల పురోగతి పరిశీలన

**వరంగల్ వాయిస్, హనుమకొండ:** హనుమకొండలోని నిజాం కాలం నాటి చారిత్రక భవనం, కలెక్టర్ బంగ్లాను ఓరుగల్లుకు ఓ ఐకాన్‌గా, హెరిటేజ్ భవనంగా మార్చే దిశగా జరుగుతున్న అభివృద్ధి పనులను కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. 138 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ భవనం చరిత్రలో నిలిచిపోయేలా, సందర్శకులకు ఆకర్షణీయ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కుడా ప్రత్యేక నిధులతో పనులు చేపట్టింది. నిజాం కాలం నాటి నిర్మాణ పద్ధతులను అనుసరిస్తూనే, పూర్తి స్థాయిలో బంగ్లాను అభివృద్ధి చేస్తున్నారు. ఈ పనుల పురోగతిని తెలుసుకునేందుకు వెంకట్రామ్ రెడ్డి బంగ్లాను, దాని పరిసరాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

# సర్కారు బడిలో తప్పుల తడకల రాతలు




**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** పాఠశాలలు పునఃప్రారంభమైన వేళ, విద్యార్థులకు ఆదర్శంగా నిలవాల్సిన ప్రభుత్వ పాఠశాలల తీరు విమర్శలకు దారి తీస్తోంది. ముఖ్యమంత్రి, గవర్నర్, విద్యాశాఖ మంత్రి వంటి కీలక పదవుల్లో ఉన్నవారి పేర్లను సైతం తప్పుల తడకగా ప్రదర్శిస్తూ, పాత పేర్లతోనే నెట్టుకొస్తున్న తీరుపై తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హనుమకొండ జిల్లా, కమలాపూర్ మండలంలోని ఉప్పల్ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల గోడలపై ఉన్న రాతలు దీనికి నిదర్శనం. సాధారణంగా ఏ చిన్న పిల్లాడిని అడిగినా మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఠక్కున చెబుతారు. అలాగే గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ పేరును ప్రస్తావిస్తారు. కానీ, ఉప్పల్ పాఠశాల గోడలపై మాత్రం ఇంకా పాత ముఖ్యమంత్రి కేసీఆర్ పేరు, పాత గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పేర్లు దర్శనమిస్తున్నాయి. విద్యాశాఖ మంత్రి పేరు కూడా తప్పుగానే ఉంది. అంతేకాదు, జిల్లా పేరు




కూడా సంవత్సరాలు గడుస్తున్నా, ఇంకా వరంగల్ అర్బన్ జిల్లాగానే కొనసాగుతోంది. ప్రస్తుతం ఇది హనుమకొండ జిల్లాగా మారిన విషయం తెలిసిందే. పాఠాలు చెప్పే గురువులు ఈ తప్పులను గమనించడం లేదో, లేక నిర్లక్ష్యం చేస్తున్నారో తెలియదు కానీ, చాలా కాలంగా ఈ పాత పేర్లే దర్శనమిస్తున్నాయని స్థానిక తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. బడి ప్రారంభమైన మొదటి రోజునే ఈ తప్పులను గమనించిన తల్లిదండ్రులు, ఈ విషయాన్ని మీడియా దృష్టికి తీసుకొచ్చారు. "పాఠాలు చెప్పే సార్లే ఇలా తప్పులు చేస్తే, పిల్లలు ఏం నేర్చుకుంటారు?" అని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉపాధ్యాయులు స్పందించి, వెంటనే ఆ గోడలపై ఉన్న తప్పుడు సమాచారాన్ని సరిచేసి, ప్రస్తుత ముఖ్యమంత్రి, గవర్నర్ పేర్లను సవరించాలని డిమాండ్ చేస్తున్నారు.విద్యార్థుల భవిష్యత్తుకు, సరైన సమాచారానికి సంబంధించి ఉపాధ్యాయులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఈ ఘటన మరోసారి గుర్తుచేస్తోంది.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు లబ్ధి

■ **ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ప్రణవ్**



**వరంగల్ వాయిస్, హుజురాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అర్హులైన ప్రతి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేస్తామని, పదేళ్ల నిరీక్షణ తర్వాత గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలు అందజేస్తుండటం సంతోషంగా ఉందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ అన్నారు. హుజురాబాద్ మండలం సింగాపూర్, జూపాక గ్రామాల్లో 20 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆయన పట్టాలను అందజేశారు.ఈ సందర్భంగా ఇళ్ల పట్టాలు అందుకున్న లబ్ధిదారులు మిఠాయిలు పంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి, మంత్రులకు, నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రణవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ, పదేళ్లలో ఇళ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రజల నుండి డిమాండ్ వచ్చినా గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లబ్ధిదారులను గుర్తించి, రాజకీయాలకు అతీతంగా ఇళ్లు ఇస్తున్నామని స్పష్టం చేశారు. మొదటి విడతలో ఇళ్లు రాని వారు ఎవరూ అధైర్యపడొద్దని, రానున్న మూడు నెలల్లో మరో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం కొనసాగుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అలాగే, జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని అబాది జమ్మికుంటలోని 14వ వార్డులోనూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రణవ్ పట్టాలను అందజేశారు. ప్రజలు ప్రభుత్వం సూచించిన నియమాలు పాటిస్తూ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మండల అధ్యక్షుడికి ప్రణవ్ పరామర్శ..**

జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరమనేని పరశురామ్ తల్లి లింగమ్మ ఇటీవల మరణించగా, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ గండ్రపల్లిలోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పంట మార్పిడి పాటించండి.. నేల ఆరోగ్యాన్ని కాపాడండి



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండంలోని కల్లెడ గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం జరిగింది. ఇందులో రైతులకు గ్రామపంచాయతీ భవనంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా తక్కువ యూరియా వాడకం మీద అవగాహన కల్పించారు. తక్కువ యూరియా వాడకం అంటే ఉదాహరణకు వరి పంటలో కేవలం 100 కిలోలు యూరియా 50 కిలోల డీఏపీ, 25కిలోల పోటాష్ వాడుకోవాలని సూచించారు. తద్వారా సాగు ఖర్చును తగ్గించుకొని నేల, నీరు, వాతావరణ కాలుష్యాన్ని తగ్గించుకోవచ్చని సూచించారు. అవసరం మేరకు రసాయనాలను వాడుకోవాలంటే ఎరువులు, గడ్డి మందులు, పురుగుమందులు, తెగులు మందులు, సిఫారసు మేరకు మాత్రమే వాడాలని తద్వారా నేల నీరు, వాతావరణ కాలుష్యమును తగ్గించుకోవచ్చని సూచించారు. రైతులు ఎరువులు, విత్తనాలు పురుగుమందులు, తెగులు మందులు కొనుగోలు చేసినప్పుడు తప్పక కొనుగోలు రసీదులను తీసుకోవాలని తద్వారా పంటలకు ఏ సమయంలో అయినా నష్టం వాటిలినప్పుడు నష్టపరిహారాన్ని ఆ కంపెనీ నుంచి పొందడానికి అవకాశం ఎక్కువగా ఉంటుందని సూచించారు. అదేవిధంగా సాగునీటిని ఆదా చేయడం ద్వారా నీటి నిల్వలను కాపాడాలని తద్వారా రాబోయే తరాలకు మంచి నీటి వనరులను మంచి చెరువులను మంచి నీటి సదుపాయాన్ని అవసరాలు నెరవేరే విధంగా ఉండాలని తెలియజేశారు. అదేవిధంగా పంట మార్పిడి అవసరం గురించి తెలియజేశారు. ఈ వివిధ పంటలలో అధిక దిగుబడి సాధించడానికి పంట మార్పిడి ఏ రకంగా సహాయపడుతుంది. అదేవిధంగా నేలసారం వృద్ధి అవుతుందని, వివిధ పంటలలో ఉదాహరణగా సూచించారు. వరికి ముందు పచ్చి రొట్ట పంటలు వేసుకోవడం వరి తర్వాత పెసర్లు, బబ్బెర్లు, మినుములు గాని వేసుకోవడం ద్వారా పప్పు దినుసులు, అవసరాలు నెరవేరుతుంది. ఈ పంటలను నేలలో కలియ దున్నడం ద్వారా నేలా ఆరోగ్యం మెరుగవుతుందని, తద్వారా సుస్థిర ఆదాయాన్ని పొందవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ సీహెచ్.రాములు, డాక్టర్ పి.ప్రశాంత్, మండల వ్యవసాయ అధికారి టీవీఆర్ఆర్ ప్రశాంత్, వ్యవసాయ విస్తరణాధికారి బి.చందులాల్, వ్యవసాయ విద్యార్థులు సంజీవని, గౌతమ్, రైతులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ విధమైన కార్యక్రమాలను ముందు ముందు కూడా జరపాలని అదేవిధంగా ఇట్లాంటి కార్యక్రమాన్ని సీజన్ స్టార్ట్ అయినంక అంటే జూన్ మాసంలో రైతులకు అవగాహన కల్పించడం కోసం ఉద్దేశించినవిగా ఇట్లాంటి కార్యక్రమాలను మునుముందు చేయాలని రైతులు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా సేంద్రియ వ్యవసాయం గురించి కూడా రైతులు ఆసక్తిగా వారి వారి సందేహాలను నివృత్తి చేసుకోవడం జరిగింది.



# బేబీ బంప్‌తో లావణ్య త్రిపాఠి

మెగా బ్రదర్ ముద్దుల తనయుడు వరుణ్ తేజ్‌ని వివాహం చేసుకొని మెగా కోడలిగా మారింది లావణ్య త్రిపాఠి. ఈ జంట కొన్నాళ్లు సీక్రెట్‌గా ప్రేమాయణం నడిపి ఆ తర్వాత పెద్దల సమక్షంలో నిశ్చితార్థం చేసుకొని అనంతరం పెళ్లి పీటలెక్కారు. తాజాగా వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి మాల్దీవులలో ఎంజాయ్ చేస్తున్నారు. ఇలా మాల్దీవులలో ఈ ఇద్దరు తమ వ్యక్తిగత జీవితాన్ని గడుపుతున్నారు. అయితే వారు ఇలా టూర్ కు వెళ్ళినట్లు– సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మాల్దీవుల విహారయాత్ర నుండి ఒక పిక్‌ని లావణ్య త్రిపాఠి షేర్ చేసింది. మాల్దీవ్స్‌కి వెళ్లిన లావణ్య తన ఇన్‌స్టాలో భర్తతో కలిసి దిగిన పిక్ షేర్ చేయగా, ఇందులో లావణ్య బేబి బంప్‌తో కనిపిస్తుంది. ఇది చూసి నెటిజన్స్ క్యూట్ కామెంట్స్ చేస్తున్నారు. వెయిటింగ్ అంటూ ఆ పోస్ట్‌కి కామెంట్స్ పెడుతున్నారు. కాగా, 2023 నవంబర్‌లో ఇటలీలో జరిగిన ఒక విలాసవంతమైన డెస్టినేషన్ వివాహంలో వివాహం చేసుకున్నారు. ఈ జంట తరచుగా విహార యాత్రలకి వెళుతూ అందమైన క్షణాలను పంచుకుంటారు మరియు ఇప్పుడు లావణ్య పంచుకున్న పోస్ట్ మాత్ర వైరల్ అయింది. లావణ్య బేబి బంప్ పిక్ సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. లావణ్య కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే మెగా హీరో వరుణ్ తేజ్‌ను ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వివాహం తర్వాత సినిమా రంగానికి దూరమైన లావణ్య, ఇటీ–వల ఒక సినిమాతో రీఎంట్రీ– ఇవ్వనున్నట్లు– ప్రకటించారు. అయితే, ఆ తర్వాత తాను గర్భవతి కావడంతో ఆ షూటింగ్ కూడా మధ్యలోనే ఆపేసి, ప్రస్తుతం ఇంట్లోనే ఉంటూ విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇటీవల లావణ్య తన పెంపుడు కుక్క మరణించడంతో తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఎంతో అల్లారు ముద్దుగా పెంచుకుంటు–న్న తన పెంపుడు కుక్క మృతి చెందిన విషయాన్ని లావణ్య తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పంచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. తన పెంపుడు కుక్క మరణం లావణ్యని తీవ్ర భావోద్వేగానికి గురి చేసింది.



# పుట్టినరోజు సందర్భంగా గ్లింప్స్ విడుదల

టాలీవుడ్ యాక్షన్ హీరో గోపీచంద్ ప్రస్తుతం ఓ విభిన్న కథతో రాబోతున్నాడు. ఈ సినిమా ఆయన కెరీర్‌లో 33వ ప్రాజెక్ట్ కావడంతో దీనిని 'గోపీచంద్ 33'గా ట్యాగ్ చేస్తున్నారు. 'ఘాజీ' వంటి చిత్రంతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు సంకల్ప్, ఇప్పుడు గోపిచంద్‌తో కలిసి ఈ స్పెషల్ కాన్సెప్ట్ ప్రాజెక్ట్‌ను అందిస్తున్నారు. ఇందులో భాగంగా జూన్12న గోపీచంద్ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రం నుండి ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ వీడియో అభిమానుల్లో భారీ అంచనాలు రేకెత్తిస్తోంది. గ్లింప్స్‌లో గోపిచంద్ సరికొత్త గెటప్‌తో కనిపించడంతో పాటు– సినిమాలో సాంకేతికతకు ప్రాధాన్యతను హైలైట్ చేశారు. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఇంట్రస్టింగ్ గా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా గోపీచంద్ లుక్ మొత్తం మార్చేశాడు. ఇక ఈ సినిమా ఒక స్పెషల్ మిషన్ నేపథ్యంతో సాగుతుందన్న టాక్ ఉంది. గోపిచంద్ ఇందులో ఓ కమాండో రోల్‌లో నటిస్తున్నారని సమాచారం. ఇంటర్నేషనల్ లెవెల్‌లో మిషన్స్, హై –టె–క్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఇందులో కీలకంగా ఉండబోతున్నాయి. సంకల్ప్ రెడ్డి □`టసైల్‌కు తగ్గట్టుగా ఈ సినిమా స్క్రీన్ ప్లే చాలా కొత్తగా ఉంటుందని ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ సాగుతోంది. మొత్తంగా చూస్తే ఈ మూవీ మొదటి గ్లింప్స్‌తోనే ప్రేక్షకులలో భారీ హైప్ క్రియేట్ చేసింది. గోపీచంద్ మరోసారి తన యాక్షన్ మేనరిజంతో థ్రిల్ కలిగించబోతున్నాడన్న నమ్మకాన్ని ఈ వీడియో కలిగించింది.







# వెంకటేశ్, ఎన్టీఆర్‌లతో త్రివిక్రమ్ సినిమాలు

అధికారికంగా ప్రకటించిన నిర్మాత నాగవంశీ ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ సినిమాలపై ప్రేక్షకుల్లో అంచనాలు ఎప్పుడు తారా స్థాయిలో ఉంటాయనే విషయం తెలిసిందే. కానీ గత కొద్ది రోజులుగా త్రివిక్రమ్ తదుపరి సినిమాల పై అనేక ఊహాగానాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో, ప్రొడ్యూసర్ నాగవంశీ వాటికి పూర్తి స్థాయిలో క్లారిటీ ఇచ్చారు. తాజాగా నాగవంశీ తన ట్విటర్ ద్వారా.. 'ఇట్స్ అఫీషియల్... త్రివిక్రమ్ తదుపరి రెండు సినిమాలు ఇప్పటికే లాక్ అయ్యాయి. వాటిలో ఒకటి వెంకటేష్ గారితో, మరొకటి జూనియర్ ఎన్టీఆర్‌తో. త్రివిక్రమ్ పేరుతో వేరే హీరోల గురించి వస్తున్న కథనాలు కేవలం ఊహాగానాలు మాత్రమే' అని పేర్కొన్నారు. ఈ ప్రకటనతో త్రివిక్రమ్ అభిమానుల్లో నెలకొన్న సందేహాలకు చెక్ పడిరది. ప్రత్యేకంగా వెంకటేష్, ఎన్టీఆర్‌లతో ఆయన రూపొందించనున్న సినిమాలపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇద్దరూ పాన్ ఇండియా స్థాయిలో పాపులారిటీ– కలిగిన స్టార్లు కావడం వల్ల, ఈ సినిమాల పై అటు– ఇండస్ట్రీలోను, ఇటు– ప్రేక్షకుల్లోను భారీ ఆసక్తి నెలకొంది. త్రివిక్రమ్ □`టసైల్‌లో వినోదం, భావోద్వేగం, క్లాస్–మాస్ మిక్స్ ఉండే ఈ రెండు ప్రాజెక్టులు ఎలా ఉండబోతున్నాయనే దాని పై అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



# శ్రీవారి భక్తి పారవశ్యంలో..

సీనియర్ నటి సురేఖా వాణి ఇటీవల ఓ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేయగా, అది నెట్టింట్లో తెగ వైరల్ అవుతోంది. అందులో ఆమె తన చేతిపై గోవింద నామాలు, శ్రీవారి పాదాల టాటూను చేయించుకుంటున్న దృశ్యాలు కనిపించాయి. అయితే ఈ వీడియో పై నెటిజన్ల నుంచి మిశ్రమ స్పందన వస్తోంది. టాటూ వేయించుకునే సమయంలో సురేఖా వాణి చేసిన ఎక్స్‌ప్రెషన్లు, అరుపులపై కొంతమంది నెటిజన్లు 'ఇది భక్తి చూపించడమా?' అని 'ఈ భక్తి కన్నా, వీడియోల కోసం చేసే డ్రామా ఎక్కువగా కనిపిస్తుంది' అని విమర్శిస్తున్నారు. మరి కొందరు 'దేవుడితో ఇలా ఆటలు అడటం సరైన పద్ధతి కాదు' అంటూ సలహాలు కూడా ఇస్తున్నారు. మరి కొంత మంది మద్దతుగా స్పందిస్తూ.. ' ప్రతీ ఒక్కరికీ తమ భక్తిని వ్యక్తపరచడానికి వారి ఓ రీతి ఉంటు–ంది, ఇది ఆమె వ్యక్తిగత అభిమానం మాత్రమే.. తక్కువచేసి మాట్లాడడం తగదు' అంటూ కామెంట్‌లు చేస్తున్నారు. మొత్తానికి, సురేఖా వాణి టాటూ వీడియో తో మరోసారి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నార్మల్ గానే ముందు నుండి కూడా సురేఖా వాణి తన కూతురు సుప్రితల మీద నెటిజన్లు ఎప్పుడూ నెగెటివ్ కామెంట్స్ చేస్తూనే ఉంటారు. ప్రతి విషయంలో వారిద్దరినీ ట్రోలింగ్ చేస్తూనే ఉంటారు. వెకేషన్‌లకు వెళ్లినా, పొట్టి బట్టలు ధరించినా, పార్టీలు చేసుకున్నా, పబ్బుల్లో కనిపించిన ఇలా ప్రతి విషయంలో ఈ తల్లీకూతుళ్లను నెటిజన్లు ట్రోలింగ్ చేస్తూనే ఉంటారు. ఇప్పుడు ఈ టాటూ వీడియో తో మరోసారి వైరల్ అవుతున్నారు.



వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
గురువారం, జూన్ 12, 2025

# కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ అందజేత



**వరంగల్ వాయిస్, శాయంపేట :** కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఎదగాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు. విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, విద్యార్థులంతా కష్టపడి చదివి భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించాలని ఆమె ఆకాంక్షించారు. పోచంపల్లి, న్యూ శాయంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పునః ప్రారంభ కార్యక్రమానికి ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. నూతన విద్యా సంవత్సరం ప్రారంభోత్సవం సందర్భంగా విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టిందన్నారు. అందులో భాగంగానే పాఠశాలలు ప్రారంభమైన మొదటి రోజునే విద్యార్థుల చేతికి యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు అందజేయడం జరిగిందన్నారు. గతంలో తాను కడియం ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్, యూనిఫామ్స్ అందజేసినట్లు వెల్లడించారు. నేడు ఎంపీగా మళ్ళీ పుస్తకాలు అందజేసే అవకాశం వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. ఇటీవల వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని డీఈఓలతో సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాల సమస్యల పట్ల సుదీర్ఘంగా చర్చించినట్లు ఎంపీ వెల్లడించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం తమ బాధ్యతగా ప్రభుత్వం భావిస్తోందన్నారు. అందులో భాగంగానే కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ స్కూళ్లను తీర్చిదిద్దుతోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతులు, నాణ్యతతో కూడిన విద్యను అందిస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, డీఈఓ వాసంతి, ఇతర అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ లక్ష్యంగా అడుగులు

- కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చెప్పాలి
- ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ 11 ఏళ్ల పాలనలో సాధించిన ప్రగతిని హర్షిస్తూ గురువారం వరంగల్ చౌరస్తాలోని కే కన్వెన్షన్ హాల్ లో కార్యక్రమ నిర్వహణ జిల్లా కన్వీనర్ కుసుమ సతీష్ అధ్యక్షతన సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ, వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పాల్గొన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సాగుతున్న నరేంద్ర మోదీ 11 ఏళ్ల పాలనపై ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీ ఎగ్జిబిషన్ ని ప్రారంభించి వీక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నరేంద్ర మోదీ చేసిన అభివృద్ధి పథకాలు, సాధించిన ఆర్థిక ప్రగతి ఫలాలను ప్రజలకు వివరించాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు వారి కుటుంబ సభ్యుల సంఖ్య ప్రకారం ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలన్నారు.

## రాజకీయంగా మహిళలు ఎదగాలి..

బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ మాట్లాడుతూ.. రాజకీయంగా మహిళలు ఎదగాలన్నారు. చట్టసభలో వారి భాగస్వామ్యం ఉండాలనే లక్ష్యంలో బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్‌లో మహిళా బిల్లును ప్రవేశపెట్టి ఆమోదం పొందించిందన్నారు. ఇది మహిళలందరూ గర్వించదగిన విషయమన్నారు. దేశంలోనే అత్యున్నతమైన పదవిని మహిళకు కట్టబెట్టిన ఘనత బీజేపీదేనని వివరించారు. ప్రధాని మోదీ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలనే ఉద్దేశంలో ముద్ర లోన్లు, ఉజ్వల గ్యాస్ పథకం, ప్ర ధా న మం త్రి ఆవాస్ యోజన ప్రవేశపెట్టారన్నారు.




## చారిత్రాత్మక విజయాలు..

బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మా ట్లా డు తూ ఎన్నో చారిత్రాత్మక విజయాలతో మోదీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకొని ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందన్నారు. మోదీ ప్రభుత్వం దృఢ సంకల్పంతో సాకారమైన అనేక లక్ష్యాలను గురించి, ఆయన నాయకత్వంలో బీజేపీ కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన అద్భుతమైన పథకాలను ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. అందుకు అనుగుణంగా బూత్ స్థాయి వరకు మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను తీసుకెళ్లాలన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంగా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతోందన్నారు. ఉగ్రవాదంపై పోరుకు ఆపరేషన్ సింధూర్ ప్రపంచ వ్యాప్తంగా కొత్త ఒరవడిని సృష్టించింది రవికుమార్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు శ్రీధర్, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, రత్నం సతీష్ షా, నర్సంపేట కంటెస్టెడ్ కంభంపాటి పుల్లారావు, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, కార్యక్రమ కో– కన్వీనర్ ముంద్రాతి వెంకటేశ్వర్లు, జిల్లా, మండల పదాధికారులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



# దేవుడి భూములు కబ్జా చేస్తే పీడీ యాక్ట్

- దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హెచ్చరిక
- చెంగిచెర్ల దేవుడి మాన్యాల ఆకస్మిక తనిఖీ

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** రాష్ట్రంలో దేవాదాయ శాఖకు సంబంధించిన భూములు కబ్జా కాకుండా చూస్తామని, ఎవరైనా అతిక్రమిస్తే పీడీ యాక్ట్ పెడతామని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హెచ్చరించారు. తాము అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే దేవుడి భూములు కాపాడుతున్నట్టు సురేఖ వివరించారు. గురువారం మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ కార్పొరేషన్ చెంగిచెర్లలో దేవాదాయ శాఖ భూమి అన్యాక్రాంతం అవుతున్నాయన్న ఫిర్యాదు మేరకు మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ జిల్లా రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మీడియాతో మాట్లాడుతూ... మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ కార్పొరేషన్ చెంగిచెర్ల రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 33/8 లో 10.33 ఎకరాలు, సర్వే నెంబరు 33/9 లో 13 ఎకరాలు, సర్వే నెంబరు 33/10 లో 6.33 ఎకరాల చొప్పున మొత్తం 30.28 ఎకరాల భూమిని 1968 లో టీఎల్పీ చారిటబుల్ ట్రస్ట్ కు భూ పట్టదారులైన తోటకూర ఎల్లయ్య యాదవ్, రామయ్య చౌదరి తదితరుల ద్వారా... సీలింగ్ యాక్ట్ నిబంధనల మేరకు సదరు భూమిని 1976 సంవత్సరంలో దేవాదాయ శాఖకు అప్పగించారని తెలిపారు. అప్పటి నుంచి ఈ భూమి దేవాదాయ శాఖ పరిధిలో ఉందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈ భూమిని కాపాడుతూ వచ్చాయన్నారు. అయితే, ఈ భూములను కబ్జా చేసేందుకు కొంతమంది పని చేస్తున్నారని మంత్రి ఆగ్రహించారు. దేవాదాయ శాఖ భూములు కబ్జాకు పాల్పడితే ఎవరైనా సరే వదిలే ప్రసక్తే లేదని మంత్రి హెచ్చరించారు. అయినా, భూములను స్వాధీనం చేసుకొన్న కబ్జా దారులపై పీడీ యాక్ట్ పెడుతామని హెచ్చరించారు. రాష్ట్రంలో వివిధ ఆలయాల పరిధిలో మొత్తం 91,827 ఎకరాలున్నట్టు ఎండోమెంట్ గుర్తించిందన్నారు. అందులో 25 వేల ఎకరాలు కబ్జా అయినట్టు నిర్ధారించింది. మరో ఆరు వేల ఎకరాలు ఇతర రాష్ట్రాల పరిధిలో ఉన్నట్టు తేలిందని దేవాదాయ శాఖ అధికారులు చెబుతున్నారు.



# బడుల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

☐ హనుమకొండ డీఈఓ వాసంతి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తల్లిదండ్రుల భాగస్వామ్యం సంపూర్ణంగా ఉన్నప్పుడే పాఠశాలలు సమగ్ర అభివృద్ధిని సాధిస్తాయని హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డి.వాసంతి అన్నారు. హనుమకొండలోని ప్రభుత్వ మర్కజి ఉన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాఠశాలల్లో క్వాలిటీ పెంచడం తమ బాధ్యత అని, పాఠశాలల అస్తిత్వాన్ని కాపాడే బాధ్యత మాత్రం తల్లిదండ్రులు తీసుకోవాలని కోరారు. ప్రతి నెల మూడో శనివారం తల్లిదండ్రుల సమావేశానికి క్రమం తప్పకుండా హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి బద్దం సుదర్శన్ రెడ్డి, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com